"యావండీ! మన కృష్ణమూర్తి పెళ్లయిన సంవత్సరంలోనే భార్యనొదిలేసి అలా జులాయిగా తిరుగుతుంటే కాస్త మీరైనా మందలించకూడదూ?" అంది సౌందర్య, పొద్దున్నే.

చదువుతున్న పత్రికను బల్లమీదికి విసిరికొట్టి తలెత్తి భార్య ముఖంలోకి చూసేడు రామ్మూర్తి. ఈరోజూ అంతే!

# సౌందర్య స్నానం

—గోపరాజు నాగేశ్వరరావు

పది గంటలు కావస్తోన్నా ఆవిడ ఇంకా స్నానం చెయ్యనట్టుంది. అసలే ఎండాకాలం. చెమటకు తడిసిన కుంకుమబొట్టు నొసటి గీతల్లో కుండా నెత్తుటి పాయల్లే పార్తోంది. కళ్లకింద అంగుళం మేరకు నల్లగా అలుక్కుపోయిన కాటుక చూస్తుంటే సౌందర్య కళ్లకింద తేనెపట్లు పెట్టినట్టుంది!

భార్యకు అనునయంగా ఎన్నిసార్లు చెప్పేడో తను, పొద్దున్నే నిద్రలేవగానే ఆ కాయంమీద కాసిని నీళ్ళు బోర్లించి, సబ్బుతో రుద్ది స్నానంచేసి మరీ కనిపించమని!

అలా పొద్దున్నే స్నానంచేసి, అందంగా ముస్తాబై భర్త నిద్రలేవగానే ఎదరగా కనిపిస్తే ఆ ఉత్తేజమే వేరు. కానీ సౌందర్య ఏనాడూ అలా కనిపించిన జ్ఞాపకం రామ్మూర్తికి లేదు!

జిడ్డోడే ముఖంతో, అంచులు చీకిపోయి పేలికలు వేలాడే లంగాతో బండలూడుస్తూ, రేగిపోతోన్న జుట్టును బలవంతంగా ముచ్చెన గుంతలో ముడేసి దాచేపెట్టి, ముక్కులు ఎగచీత్తో ఇల్లంతా గునగునా నడవటం ఆమె అలవాటు!

రామ్మూర్తికి మాత్రం నిద్రలేవగానే సౌందర్యను అలా చూస్తే నిష్కారణంగానే ఎందుకో మరి, జీవితం మీదే విరక్తి పుడుతుంది! ఆరోజల్లా దిగులు దిగులుగానే ఉంటుంది!

రామ్మూర్తి భార్య ముఖంలోంచి కళ్లు వాల్చేసేడు, మౌనంగా.

"మాట్లాడరేం? చెప్పేది మీక్కాదూ..." విసుక్కుంది సౌందర్య.

ఇక మాట్లాట్టం తప్పదన్నట్లు చిన్నగా దగ్గేడు రామ్మూర్తి.

రామ్మూర్తి ఏదో చెప్తోన్నాడని గ్రహించింది సౌందర్య. తల వెంట్రుకల్లోకి వేళ్లు దూర్చి గోక్కుంటూ ఓ అడుగు ముందుకు జరిగి భర్తకు బొడ్లో దోపిన చీర కొంగును విసురుగా లాగి కుచ్చిళ్ల దులుపుతూ—

"మీరూ చెయ్యండా సాహసం. ఏం బెదిరిస్తున్నారా... వాడిలా మీరు చేస్తే వాడి భార్యలాగా నేనేం బెంబేలు పడిపోను. నా మానాన నేను దర్జాగా బతుకుతాను..."

"ఛీ... ఛీ... అంత పాడుమాట అనకోయ్. అయినా నీకేం కర్మ కాలింది చెప్పూ! ఏదో సర్దాగా అన్నా కానీ నాకాపాటి ధైర్యం లేదని నీకు మాత్రం తెలీదూ?" అన్నాడు రామ్మూర్తి. ప్రసన్నంగా నవ్వుతో.

సౌందర్యకు తన్ను తాను సంబాళించుకుందికి చాలా కష్టమైంది. క్రమంగా ఆవేశం తగ్గింతర్వాత, బుసలు పెట్టటం మాని, మామూలుగా శ్వాసపీలుస్తో—

"అది కాదండీ! మరే... మరే... వాడీమధ్య వేశ్యల దగ్గరిక్కూడా వెళ్తున్నాట్ట"— భయంకరమైన రహస్యం చెప్పినట్టు గొంతు పూర్తిగా తగ్గించి చెప్పింది సౌందర్య.

రామ్మూర్తి పెద్దగా నవ్వేడు.

"సౌందర్యా! అసలే ఎండాకాలం. ఈ మల్లెపూలు, మామిడికాయల సీజన్లో ఏ మగాడు మాత్రం మడికట్టుక్కూచుంటాడు?" అడిగేడు రామ్మూర్తి.

సౌందర్య ఠక్కున తలెత్తి కోపంగా రామ్మూర్తివేపు చూస్తో—

"మాకు మాత్రం సీజను కాదూ..." అంటో మరింత దగ్గరగా నించుంది.

"ఇప్పుడు కొంపలేం మునిగిపోయేయంటావ్?" అడిగేడు రామ్మూర్తి.

సౌందర్యకు చిర్రెత్తుకుంది. "ఒకవైపు వాడలా సంసారం నాశనం చేసుకుని వీధుల్లో తిరుగుతుంటే అంతకన్నా కొంపలేం మునగాలి?" కోపంతో ముఖం చిట్లించి అంది సౌందర్య.

"చూడు సౌందర్యా! నేను చెయ్యలేని సాహసం మీ తమ్ముడు కృష్ణమూర్తి చేసేడు. మనసుకు నచ్చిన దార్లో ఆనందం అనుభవిస్తున్నాడు. అందుకు నేను మా బామ్మర్దిగాణ్ణి అభినందించాల్సింది పోయి మందలించటం ఏం సబబుగా ఉంటుంది చెప్పూ?'

రామ్మూర్తి చాలా కన్విన్సింగానే అడిగినా సౌందర్య మాత్రం రామ్మూర్తి అన్నదానికి రెచ్చిపోయింది.

క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా విసురుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

రామ్మూర్తికి నోటివెంట మాట రాలేదు.

★★★

బావమరిది కోసం విజయవాడంతా గాలించేడు రామ్మూర్తి. ఎక్కడా అతడి ఆచూకీ తెలియలేదు.

వారం రోజుల తర్వాత కబోలు, ఎవరో చెప్పేరు. 'కృష్ణమూర్తి రోజూ సాయంత్రం బందరు కాల్వ గట్టుదగ్గర కనిపిస్తున్నాడు' అని.



సాయంకాలం కాగానే రామ్మూర్తి హడావిడిగా బయల్దేరి బందరు కాల్వ వెంటే నడుస్తో కృష్ణమూర్తి కోసం గాలించేడు.

రామ్మూర్తి ప్రయత్నం ఫలించింది. అంత కొంచెం దూరంగా బందరు కాల్వగట్టుమీద కూచు న్న కృష్ణమూర్తిని చూసేడు రామ్మూర్తి. పెద్ద పెద్ద అడుగులేస్తో కృష్ణమూర్తి దగ్గరికి వెళ్ళి భుజంమీద చెయ్యివేసేడు.

ఏదో ఆలోచనల్లో కూరుకుపోయిన కృష్ణమూర్తి ఉలిక్కిపడి తలెత్తి రామ్మూర్తిని చూసి —''బావా!'' అన్నాడు ఆశ్చర్యంగా.

గడ్డాలూ, మీసాలూ పెరిగి కృష్ణమూర్తి పిచ్చివాళ్ళా ఉన్నాడు.

''ఇంటికి వెళ్దాం పద. నీ కోసం మీ అక్కయ్య గాభరా పడుతోంది'' చెప్పేడు రామ్మూర్తి.

కృష్ణమూర్తి తాత్వికంగా నవ్వేడు. ''ఏది ఇల్లు. ఏది పెళ్ళాం, ఎవరికెవరు ఈలోకంలో... బావా! అంతర్లీనంగా నన్నే అంటి పెట్టుకుని ఉంటో అనుక్షణం వేధించే ఈ ఆవేదన పరమార్థం ఎవరు మాత్రం 'ఇది' అని ఇదమిత్థంగా చెప్పగలరు? ఓ నవ్వు వెనకనే విషాదం, ఓ పువ్వు వెనక ముల్లూ, ఓ ప్రేమ వెనక కార్యకారణ సంబంధం... ఎంత కలుషితమైపోతోందో జీవితం'' అని కృష్ణమూర్తి తెరలు తెరలుగా నవ్వేడు.

రామ్మూర్తికి భయమేసింది. బిత్తరపోయి అలాగే చూస్తో నించున్నాడు.

''చెప్పవేం బావా! జంతువుకోసం మాటువేసిన వేటగాడి సహనం ఔదార్యమనిపించుకుంటుందా? శవంకోసం దేగపడే వెంపర్లాట ప్రేమ అవుతుందా?—''

రామ్మూర్తి సన్నగా ఒణుకుతున్నాడు. చిరుచెమటలు పోస్తున్నాయి. కృష్ణమూర్తి వాలకం చూస్తుంటే 'సైకిక్'గా మారినట్టనిపిస్తోంది. అలాంటి వాళ్ళు ఎప్పుడేం చేస్తారో చెప్పలేం. ఇంటి దగ్గరయితే సౌందర్యయినా తోడుంటుంది. కానీ ఈ బందరు

కాల్వ దగ్గర...

"కృష్ణమూర్తీ! ప్లీజ్. నా కోసం... నువ్వు మారు మాట్లాడకుండా నా వెంట రాకపోతే. నామీద ఒట్టే" పంటి బిగువుతో అంతవరకు అనగల్లేడు రామ్మూర్తి.

ఏ ఖయాల్లోకి మారేడో, ఏమోగాని కృష్ణమూర్తి క్షణంసేపు బందరు కాల్వవేపు దీనంగా చూసి, లేచి నించొని "పద బావా వెళ్దాం" అన్నాడు గాద్గదికంగా.

రామ్మూర్తి భయం భయంగా అతడివెంట నడవసాగేడు.

★★★

ముక్కుకు చెయ్యడ్డం పెట్టుకుని కూచున్నాడు కృష్ణమూర్తి. అతని ప్రక్కనే కృష్ణమూర్తి భార్య వరాలు కూచొని ఉంది.

భర్త వెళ్లి కృష్ణమూర్తిని ఇంటికి పట్టుకురాగానే సౌందర్య వరాల్ని రమ్మని కబురుపెట్టింది. ఎలాగోలా ఇద్దరికీ రాజీ చేస్తే తమ్ముడి సంసారం కుదుటపడుతుందని సౌందర్య ఆలోచన.

"ఏంరా తమ్ముడూ! భార్యాభర్తలన్నాక ఏవేవో పొరపొచ్చాలొస్తుంటాయ్, పోతుంటాయ్. అంత మాత్రాన భార్యను విడిచిపెట్టిపోవటం ఏం బావుంటుంది?" తమ్ముడితో అంది సౌందర్య.

కృష్ణమూర్తి తలెగరేస్తో మరింత తాత్వికంగా నవ్వేడు.

"నువ్వయినా చెప్పమ్మా! అసలు ఏం జరిగిందో..." మరదలివేపు తిరిగి అడిగింది సౌందర్య.

"ఏంటోనండీ ఒదినెగారూ... పెళ్లయిన కొత్తల్లో కూడా రోజూ ప్రొద్దున్నే నిద్రలేవగానే వరం... వరం... అంటూ పిల్చేవారు. తీరా దగ్గరికి వెళ్లగానే గావుకేకపెట్టి దుప్పటి ముసుగుతన్నేవారు. ఎంతగిచ్చినా ముసుగు తీస్తేనా...

"అమ్మా! నువ్వూ పొద్దున్నే స్నానం చెయ్యవా?–" ఏదో గుర్తొచ్చిన వాళ్లా మధ్యలోనే అడిగేడు రామ్మూర్తి.

వరాలు సమాధానం చెప్పలేదు. సిగ్గుతో తల వాల్చేసింది.

"ఊ... చెప్పమ్మా! ఇంకా ఏం జరిగింది?" అడిగింది సౌందర్య ఓరకంటితో మొగుణ్ణి కొరకొరా చూస్తో.

"ఏం చెప్పమంటారొదినా! నా ప్రారబ్దమేంటో కానీ, పొద్దున్నే వారు బాగు ఆకలిగా ఉన్నరోజే నాకు ఉప్మా చెయ్యాలనిపిస్తుంది. చేసేదాన్ని. ఆ ఉప్మా చూడగానే మీ తమ్ముడు అగ్గిరాముడయ్యేవారు. ఉప్మా ప్లేటున్ని ఎంత దూరం విసిరేవారనుకున్నారూ..."

"బొంబాయి రవ్వ ఉప్మా ఏనామ్మా, నువ్వు చేసేది?" అడిగేడు రామ్మూర్తి.

"అవునండీ అన్నయ్యగారూ... ఆపాటి దానికి అంత రాద్దాంతం చెయ్యాలా?" దిగులుగా అడిగింది వరాలు.

"నిజమేనమ్మా! అయినా నువ్వు మాత్రం ఎంతకాలమని సర్దుకుపోతావ్. భూదేవి సహనానిక్కూడా ఓ హద్దుటుంటుంది. కృష్ణమూర్తి నిన్నెంతగా క్షోబపెడితే వొండి ఉంటావో ఉప్మా" సానుభూతిగా అన్నాడు రామ్మూర్తి. ఇంట్లో నిన్న సౌందర్య వొండిన ఉప్మా రామ్మూర్తికి ఇంకా జ్ఞాపకం!

వొంటినట్టు సౌందర్యక్కూడా జ్ఞాపకమే. అందుకే కొంచెం తొత్రుపడి– "చాల్లేద్దురూ... వేళాకోళం. అసలు విషయంలోకి రానివ్వండి" అంది విసుగ్గా.

రామ్మూర్తి జాలిగా కృష్ణమూర్తివేపు చూస్తో మౌనంగా కూచున్నాడు.

"ఇంకా ఏం జరిగిందో చెప్పమ్మా! ఈ రోజుతో సమస్యలన్నీ పరిష్కారం చేసుకుని మళ్లీ మీరిద్దరూ చిలకాగోరింకల్లా కలిసిపోవాలి" సర్దుక్కుమంటో అంది సౌందర్య.



## ఆయన

"ప్రియా! ప్లీజ్ ఒక్క ముద్దివ్వవూ...!?"

"ఊహూ...! ఇప్పుడేం కుదర్దు. అవన్నీ పెళ్లయ్యాకే."

"మరప్పుడు మీ ఆయనూరుకుంటాడా?"

—వల్లాల శ్రీనివాసరావు (కొత్తగూడెం)

✱

## ఎలా?

నన్ను చూస్తే ఎలుకలు జడుసుకుంటాయి తెలుసా?

"అదెలా?"

"నా పిల్లిగడ్డం చూసి."

—జి.లలిత (ఒంగోలు)

"మా పెళ్లయి సరిగ్గా సంవత్సరం అయినరోజు ప్రొద్దున్నే మామూలుగా వారి దుప్పటి లాగేను. గావుకేక మామూలే! అయినా విడవకుండా ఓ చిన్న కోర్కె కోరాను. కాస్తంత డబ్బు కూడబెట్టి స్వంత ఇల్లు కట్టించమని. అది నా తప్పా ఒదినెగారూ! నేనట రోజూ ప్రొద్దున్నే స్నానంచేసి చక్కా అలంకరించుకొని ముస్తాబై కనిపిస్తే ఇల్లు దానంతట అదే తయారౌతుందని వేదాంతం చెప్పేరు. అయినా నా స్నానానికీ, సిమెంటుతో కట్టే ఇంటికీ సంబంధం ఏంటట?" కొంచెం గట్టిగానే అడిగింది వరాలు.

హాల్లో కూచున్న వాళ్లంతా రామ్మూర్తి నవ్విన నవ్వుకు అదిరిపడ్డారు.


నవ్వు ఆపి, నెమ్మదిగా చెప్పేడు




## అమ్మ

స్వర్గం నరకం చిత్రంలో మోహన్‌బాబు భార్యగా నటించిన ఉమ అనే అమ్మాయి కాలగతిన అన్నపూర్ణగా రూపాంతరం చెంది ఈ రోజు అందమైన అమ్మ పాత్రలు పోషిస్తోంది. ఎందుకు హీరోయిన్‌గా కంటిన్యూ చేయలేదు! అన్న ప్రశ్నకు సమాధానంగా హీరోయిన్‌గా కంటిన్యూ చేస్తే నేను కంటిన్యూ అయ్యే దాన్ని కానుగా! అంటుంది తెలివిగా ఈ అందమయిన అమ్మ అన్నపూర్ణమ్మ.

—సాయిరాం



—ఉత్పల

# సాహితీ సుగంధం



ధర సింహాసనమై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయములెల్ల వందిగణమై బ్రహ్మాండ మాగారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై శ్రీ గంగ సత్పుత్రియై
వరుసన్ నీ ఘనరాజసంబు నిజమై వర్ధిల్లు నారాయణా!

బమ్మెర పోతన

పూర్వకాలపు వీధిబళ్లల్లో హోరున వినిపిస్తుండేది ఈ పద్యం. ప్రసిద్ధమైన ఈ పద్యాన్ని పంతుళ్లు పిల్లలకు తప్పనిసరిగా నేర్పేవారు. పోతనగారు రచించిన నారాయణ శతకంలోనిది ఇది.

శ్రీమన్నారాయణ! ఈ భూమి నీకు సింహాసనం, ఆకాశం నీకు గొడుగు, దేవతలు నీ సేవకులు, వేదాలు నీ స్తోత్ర పాఠకులు, ఈ బ్రహ్మాండమంతా నీ నివాసం, లక్ష్మీదేవి నీ భార్య, బ్రహ్మదేవుడు నీ కుమారుడు, పవిత్రురాలైన గంగ నీ కుమార్తె, ఈ విధమైన ఐశ్వర్యంతో సర్వదా నీవు వర్ధిల్లుదువుగాక!

*

శూన్యంలోకి చూస్తో—

"ఏదో పనిమీద వెళుతూ విశ్రాంతికోసం ఈ భూమ్మీద ఆగితే 'నాది' అంటూ ఓ వారెడు భూమీ, ఓ చిన్న గూడూ భూమ్మీద కావాలంటారేం? ఆదరించి నాలుగు రోజులకోసం యిచ్చిన సత్రం గదిమీదే అజమాయిషీ అడగటం అజ్ఞానం. ఆఖరి శ్వాసతో 'ధామ్మని చచ్చి భూమ్మీద 'దబ్బు'న రాలే ఈ కట్టెను ఇంటి బయటికీడ్చి, గోడవార కూచోపెట్టి, శవస్నానం చేయించి, ఈ కట్టెను కట్టెల్లో కాల్చి, గారెల్తో భోంచెయ్యటం వెనకాల ఏముందో, ఏం లేదో..." జ్ఞాన పరాకాష్ఠకు చేరి సర్వం మర్చేపోయి తమకంలో వేల్తో జ్ఞానబోధ చేస్తోన్న మహామనీషిలా చెప్పేడు కృష్ణమూర్తి.

రామ్మూర్తి ముఖ కవళికలు పూర్తిగా మారిపోయేయి. నాడీ తంత్రుల్లో వత్తిడి పెరిగి ఉద్రేకంతో ఊగిపోతో— "నువ్వన్నది నువ్వు కాదూ. ఆమెన్నది ఆమె కాదు. ఆమే నువ్వూ ఒకటే. అంతా అద్వైతం" అన్నాడు వేల్తో వరాల్ని చూపిస్తో.

"మరి నేను నేనే— ఆమే నేనే, ఆమె ఆమే — ఆమె నేనే అయితే నా కన్నీళ్లకు ఆమే, ఆమెకోర్కెలకు నేనూ ఎలా కారణభూతులమయ్యేం? అద్వైతమే అయితే ఈ అనర్థానికి అర్థమేంటి?" మంద్రస్వరంతో అడిగేడు కృష్ణమూర్తి.

వరాలు కృష్ణమూర్తి వేపూ, సౌందర్య రామ్మూర్తి వేపూ ఆందోళనగా చూస్తున్నారు!

పేరు తెలియని కొత్త గోళాన్ని అప్పుడే చూసిన ఆశ్చర్యం తాలూకు మెరుపు మెరిసింది రామ్మూర్తి ముఖంలో క్షణంసేపు. అభిమానంగా కృష్ణమూర్తివేపు చూస్తున్నాడు రామ్మూర్తి.

సౌందర్య ఇక నిలువలేకపోయింది. భర్త తనతో ఇంచాకే చెప్పేడు, వరాలు ప్రవర్తనవల్ల కృష్ణమూర్తి 'సైకిక్'గా మారేడని, ఇప్పుడు అవే లక్షణాలు రామ్మూర్తిలో కూడా కనిపిస్తున్నాయి!

అర్జంటుగా ఆ ఇద్దర్నీ ఆస్పత్రికి తీసుకుని పోవాలన్న ఆలోచన వచ్చిన మరు నిమిషంలోనే సౌందర్య స్థిర చిత్తంతో లేచి నించొని గూడు రిక్షాకోసం వాకిట్లోకి పరుగుపెట్టింది!

★★★

ఆ సాయంత్రం...

ఆస్పత్రినించి ఇంటికి రాగానే డాక్టరు సలహా ప్రకారం వరాలు హడావిడిగా స్నానం చేసొచ్చి అందంగా అలంకరించుకుంది. తల్లో మల్లెపూలు తురుంకుంది.

ఆ రూపంలో వరాల్ని చూసిన కృష్ణమూర్తి ఠెంగున పైకిలేచి, ముందుకు దూకి — బావగారి షేవింగ్ కిట్ అందుకొని నున్నగా గడ్డం చేసుకున్నాడు. తనూ స్నానంచేసి ముస్తాబై వరాలు వేపే కన్నార్పకుండా చూస్తున్నాడు!

కృష్ణమూర్తికి కానీ, రామ్మూర్తికి కానీ ఎలాంటి మందులూ వాడే పన్లేదని చెప్పి, వరాలుకూ, సౌందర్యక్కూడా కొన్ని జాగ్రత్తలు చెప్పేడు డాక్టరు.

తమ్ముడి కుటుంబం కుదుటపడుతోందన్న ఆనందంలో డాక్టరుగారు తనకిచ్చిన సలహా మర్చేపోయి ఆనందంలో తేలిపోతూ కుర్చీలో అలాగే కూచుంది సౌందర్య.


కృష్ణమూర్తి, వరాలు వేరే గదిలోకి వెళ్లి గడియ బిగించుకోగానే ఇల్లంతా నిశ్శబ్దం ఆవరించింది.

"ఎవరు భార్య. ఎవరు భర్త. ఎవరు కర్త, ఏది కర్మ? ఇదో మాయా ప్రపంచం. ఈ మాయా ప్రపంచంలో..." ఆవరించిన నిశ్శబ్దంలోంచి ఖంగున వినిపించిన రామ్మూర్తి మాటలు విని ఉలిక్కిపడ్డది సౌందర్య. డాక్టరు సలహా గుర్తొచ్చి చివాల్న లేచి నించుంది!

రామ్మూర్తి తలెత్తి సౌందర్యకోసం చూసేడు.

అప్పటికే సౌందర్య సబ్బు, టవలు పట్టుకొని బాత్‌రూమ్‌లోకి వెళ్లిపోతోంది, కంగాళీగా!

అది చూసిన రామ్మూర్తి ముఖం పుచ్చపువ్వులా విచ్చుకుంది.




*



## మనోగతం

మనకున్న యువ నటుల్లో 'సిన్సియర్ నటుడు' భానుచందర్. ఈ మధ్య విడుదల అయిన ప్రెసిడెంట్‌గారి అల్లుడు చిత్రం డిసపాయింట్ చేయడంతో చాలా డిప్రెషన్ ఫీలయ్యాను. ఆ చిత్రంలో ఫైట్స్ ఎంతో రిస్క్ తీసుకుని చేసాం. అలాగే చిత్రం ఎక్కడా బోరు కొట్టకుండా జాగ్రత్త పడ్డాం. ప్రేక్షకులకు ఏ చిత్రం నచ్చుతుందో, ఏ చిత్రం నచ్చదో ఆ భగవంతుడికే తెలియాలి! అంటాడు భానుచందర్.

—సాయిరాం